బుధవారం 19-6-2024

# ముందడుగు

సంపుటి: 2 సంచిక: 4 పేజీలు: 5 | ₹6

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## బ్లూటూత్ స్పీకర్‌లో 99 లక్షల ఖరీదైన గోల్డ్

వివరాలు 2లో



## మోడీ శిబిరంలో కొందరు టచ్‌లో ఉన్నారు

వివరాలు 2లో



## కారును రివర్స్ తీయబోయి లోయలో పడింది

మహారాష్ట్రలో 23 ఏళ్ల యువతి మృతి

వివరాలు 4లో



## కల్కి అన్నింటికీ ముగింపు

వివరాలు 5లో

# ప్రపంచవ్యాప్తంగా 2100 అణ్వాయుధాలు

- పాకిస్థాన్‌తో పోలిస్తే ఇండియా వద్దే ఎక్కువ
- 2024నాటికీ చైనాలో 500 దాటాయి
- అమెరికా, రష్యా వద్ద 90 శాతం అణ్వాయుధాలు

**ముందడుగు జాతీయం**

ప్రపంచంలో అణ్వాయుధాలు ఉన్న దేశాలపై స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఐపీఆర్ఐ) కొత్త నివేదికను ప్రకటన చేసింది. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనా, ఇండియా, పాకిస్థాన్ లాంటి దేశాలు తమ అణ్వాయుధా సంపదను మరింత ఆధునీకరిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. గత ఏడాది అణ్వాయుధ ఆధునీకరణ ఎక్కువ సంఖ్యలో జరిగినట్లు స్వీడన్ సంస్థ తన రిపోర్టులో తెలిపింది. 2023లో చైనా వద్ద 410 అణ్వాయుధాలు ఉన్నాయని, అయితే 2024 జనవరి నాటికి ఆ సంఖ్య 500 దాటినట్లు ఎస్ఐపీఆర్ఐ తెలిపింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కూడా ఆ సంస్థ తన రిపోర్టులో వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2100 అణ్వాయుధాలు.. బాలిస్టిక్ మిస్సైళ్ల ద్వారా వినియోగించేందుకు సంసిద్ధంగా ఉన్నాయని రిపోర్టులో తెలిపారు. దీంట్లో అమెరికా, రష్యా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే చైనా ప్రస్తుతం తన వార్‌హెడ్స్‌ను ఎక్కువ సంఖ్యలో సంసిద్ధం చేసినట్లు తెలుస్తోందని రిపోర్టులో వెల్లడించారు.



ఎస్ఐపీఆర్ఐ ప్రకారం 9 దేశాలు మాత్రం తమ అణ్వాయుధాలను ప్రతి నిత్యం ఆధునీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12,121 వార్‌హెడ్స్ ఉన్నాయని, దాంట్లో మిలిటరీ వద్దే సుమారు 9,585 ఉన్నట్లు రిపోర్టులో తెలిపారు. రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా దేశాల తరహాలోనే పలురకాల అణ్వాయుధాలను వాడేందుకు ఇండియా, పాక్, నార్త్ కొరియా కూడా చూస్తున్నట్లు ఎస్ఐపీఆర్ఐ తెలిపింది. అమెరికా, రష్యా వద్ద 90 శాతం అణ్వాయుధాలు ఉన్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. అయితే పాకిస్థాన్‌తో పోలిస్తే ఇండియా వద్దే ఎక్కువ సంఖ్యలో అణ్వాయుధాలు ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది జనవరి నాటికి ఇండియా వద్ద 172 ఉండగా, పాకిస్థాన్ వద్ద 170 అణ్వాయుధాలుఉన్నట్లు స్పష్టమైంది. 2023లో ఇండియా తన సంఖ్యను స్వల్పంగా పెంచుకున్నట్లు రిపోర్టులో తెలిపారు. లాంగ్ రేంజ్ ఆయుధాలను వృద్ధి చేయడంలో ఇండియా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోందని, అవి చైనాను టార్గెట్ చేసేలా తయారు చేస్తున్నట్లు రిపోర్టులో పేర్కొన్నారు. రష్యా, అమెరికా వద్ద ఎన్ని ఐసీబీఎంలు ఉన్నాయో .. అదే సంఖ్యలో చైనా వద్ద కూడా ఆ ఆయుధాలు ఉండి ఉంటాయని రిపోర్టులో అంచనా వేశారు.



## ఐటీఐలను ప్రక్షాళన చేస్తాం

- నిరుద్యోగ యువతకు చేదోడుగా ఉంటాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2



## భారత సైన్యంలో చర్మనిధి కేంద్రం

- అందుబాటులోకి తీసుకొచ్చిన రక్షణశాఖ
- ఈ స్కిన్ బ్యాంకు హబ్‌గా పనిచేస్తుందని వెల్లడి

3

ముందడుగు
బుధవారం,
19-6-2024,
హైదరాబాద్

# మోడీ శిబిరంలో కొందరు టచ్‌లో ఉన్నారు

- కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



ముందడుగు జాతీయం

మోడీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. యూకే ఫైనాన్షియల్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోడీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ శిబిరంలోని కొందరు నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. ప్రస్తుతం కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూలదోయొచ్చు' అని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సారి ఇతరులపై ఆధారపడిన విషయం తెలిసిందే. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. ఇటీవలే వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. ఇదే సమయంలో ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు రావడం మోదీ దూకుడుకు అడ్డుకట్ట పడినట్లైంది. ఇక చేసేదేమీ లేక కూటమి నేతల మద్దతుతోనే మోదీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఒడిశాలో అతి పిన్న వయస్సు ఎమ్మెల్యే

ముందడుగు



### 26ఏళ్లకే అసెంబ్లీలో అడుగుపెట్టిన ఉపాస్నా

ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాంతో 25 ఏళ్ల నవీన్ పట్నాయక్ పాలనకు తెరపడింది. బీజేపీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొత్త అసెంబ్లీ కొలువుదీరింది. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యేలందరూ ప్రమాణస్వీకారాలు చేశారు. వీరిలో బీజేపీ ఎమ్మెల్యే ఉపాస్నా మహాపాత్ర ఒడిశా అసెంబ్లీలోనే అతిపిన్న వయస్సు ఎమ్మెల్యేగా నిలిచారు. యువ ఎమ్మెల్యే మహాపాత్ర వయస్సు ప్రస్తుతం కేవలం 26 ఏళ్లు మాత్రమే. 1997 జూన్ 20న ఆమె జన్మించారు. ప్రమాణస్వీకారం అనంతరం మహాపాత్ర మీడియాతో మాట్లాడుతూ.. అతిపిన్న వయస్సులో ఒడిశా అసెంబ్లీలో ఎమ్మెల్యే అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడం తనకు తనను ఆనందోత్సాహాల్లో ముంచెత్తిందని ఆమె అన్నారు. బ్రహ్మగిరి నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయనని, శక్తివంచన లేకుండా బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు.

# ఐటీఐలను ప్రక్షాళన చేస్తాం

ముందడుగు తెలంగాణ


- నిరుద్యోగ యువతకు చేదోడుగా ఉంటాం
- మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు శంకుస్థాపన
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నిరుద్యోగ యువతకు చేదోడుగా ఉండాలనే ఉద్దేశంతో ఐటీఐలను ప్రక్షాళన చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు. వారి విలువైన కాలాన్ని వృథా చేయకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టాం. నేను ఇల్లు కట్టుకునే సమయంలో ఇంజినీరింగ్ గ్రాడుయేట్స్ వచ్చి రూ.15 వేలు, రూ.20 వేలకు పనిచేస్తామని వచ్చారు. అదే మేస్త్రీలు, నిర్మాణ రంగంలో అనుభవం ఉన్నవారిని సంప్రదిస్తే రూ.60 వేలు అడిగారు. సర్టిఫికెట్లు జీవన ప్రమాణాలను పెంచడం లేదని అప్పుడే అర్థమైంది. అందుకే ఎంతోమంది గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్నారు. ఇక్కడే అలాంటి ఉపాధి అవకాశాలు కల్పించి ఎవరూ విదేశాలకు వెళ్లకుండా చేస్తాం. రోబోలు మొదలుకొని అత్యాధునిక యంత్రాలు తీసుకొచ్చి యువతకు శిక్షణ అందించాలని భావిస్తున్నాం. ఈ ప్రయత్నంలో తోడ్పడేందుకు ముందుకొచ్చిన టాటా సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రం నలుమూలలా 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతాం. ముఖ్యమంత్రిగా నేను ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారిస్తా. ప్రతి నెలా సమీక్ష చేస్తా" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఐటీఐలను ఆధునికీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం రూ.2,324.21 కోట్ల నిధులు ఖర్చుచేయనుంది.

## బ్లూటూత్ స్పీకర్‌లో 99 లక్షల ఖరీదైన గోల్డ్

కొచ్చి విమానాశ్రయంలో అక్రమ బంగారం స్వాధీనం



ముందడుగు కేరళ

సుమారు 99 లక్షల ఖరీదైన గోల్డ్‌ను కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. కేరళలోని కొచ్చి విమానాశ్రయంలో ఓ వ్యక్తి నుంచి అక్రమ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. బ్లూటూత్ స్పీకర్‌లో బంగారాన్ని దాచి తీసుకెళ్తున్న నౌషాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. రియాద్ నుంచి బహ్రేయిన్ ద్వారా అతను కొచ్చికి వచ్చాడు. ఎగ్జిట్ గేట్ వద్ద అతన్ని అడ్డుకున్నారు. బ్యాగేజీని స్కానింగ్ చేస్తున్న సమయంలో బ్లూటూత్ స్పీకర్‌పై అనుమానం వచ్చింది. చాలా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత గోల్డ్ ఉన్నట్లు నిర్ధారించారు. స్పీకర్ లోపల సుమారు 1.35 కేజీల బరువు ఉండే బంగారాన్ని దాచిపెట్టారు. ఈ కేసులో మరింత విచారణ చేపడుతున్నారు.

3 LOCALNEWS ప్రాంతీయ వార్తలు
ముందడుగు
బుధవారం,
19-6-2024,
హైదరాబాద్

# భారత సైన్యంలో చర్మనిధి కేంద్రం

## అందుబాటులోకి తీసుకొచ్చిన రక్షణశాఖ

## ఈ స్కిన్ బ్యాంకు హబ్‌గా పనిచేస్తుందని వెల్లడి

ముందడుగు జాతీయం

కేంద్ర ప్రభుత్వం భద్రత బలగాల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మొట్టమొదటిసారి 'చర్మనిధి' కేంద్రాన్ని ప్రారంభించింది. ఆర్మీ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కాలిన గాయాలు, ఇతర చర్మ సంబంధిత చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రక్షణశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలోని ఆర్మీ హాస్పిటల్ (పరిశోధన, రెఫరల్)లో స్కిన్ బ్యాంకును ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ సర్జన్లు, ప్రత్యేక సాంకేతిక నిపుణులు సహా అత్యున్నత స్థాయి వైద్య బృందం ఇక్కడ అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. చర్మ సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ, పంపిణీకి ఈ స్కిన్ బ్యాంకు హబ్‌గా పనిచేస్తుందని, అవసరమైన సందర్భాల్లో దేశవ్యాప్తంగా ఉన్న సైనిక వైద్య కేంద్రాలకు చేరవేస్తుందని వెల్లడించారు. సాయుధ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సైన్యం నిబద్ధతకు స్కిన్ బ్యాంకు ఓ నిదర్శనమని డీజీఎంఎస్ (ఆర్మీ), కర్నల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అరిందమ్ ఛటర్జీ పేర్కొన్నారు. చర్మం విషయంలో ప్రత్యేకంగా కేంద్రాన్ని కలిగి ఉండటం ద్వారా రోగులకు అత్యంత అధునాతన చికిత్స అందించగలమని ఆర్మీ హాస్పిటల్



కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అజిత్ నీలకంఠన్ తెలిపారు.

ఏంటీ స్కిన్ బ్యాంకు?

కాలిన గాయాలు, గ్రహణం మొర్రి, తెగిన చేతులు, వేళ్లు అతికించడం.. ఇతరత్రా చికిత్సలకు చర్మం అవసరం అవుతుంది. రోగి శరీరంలోని కాళ్లు, చేతులు, తొడలు తదితర భాగాల నుంచి చర్మం సేకరించి గ్రాఫ్టింగ్ ద్వారా గాయాలైన చోట అమర్చుతున్నారు. అయితే.. రోగి శరీరం నుంచి 15-20 శాతం మాత్రమే ఇలా సేకరించడానికి వీలవుతుంది. అంతకంటే ఎక్కువ కావాల్సి వచ్చినప్పుడు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ఏర్పాటైందే స్కిన్ బ్యాంకు.



## టాటా కాపిటల్‌తో భాగస్వామ్యం చెందిన జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా

ముందడుగు హైదరాబాద్


తమ డీలర్ల కోసం తమ ఛానల్ ఫైనాన్సింగ్ ఆప్షన్స్ ను మద్దతు చేయడానికి జేఎస్ డబ్ల్యూ ఎంజీ, టాటా గ్రూప్ ఫ్లాగ్ షిప్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ టాటా కాపిటల్ తో భాగస్వామ్యంపై సంతకం చేసింది. ఈ సహకారం వర్కింగ్ కాపిటల్, టెర్మ్ లోన్స్, డెమో కార్ లోన్స్, లీజింగ్ సొల్యూషన్స్ మరియు ఆఫ్ బ్యాలెన్స్ షీట్ స్ట్రక్చర్డ్ పరిష్కారాలతో జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా డీలర్స్ ను మద్దతు చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది. భాగస్వామ్యంపై వ్యాఖ్యానిస్తూ, సతీందర్ సింగ్ బజ్వా, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ మాట్లాడుతూ "మా ఛానల్ ఫైనాన్సింగ్ ఆప్షన్స్ ను విస్తరించడానికి టాటా కాపిటల్ తో భాగస్వామం చెందడానికి మేము ఆనందిస్తున్నాము అన్నారు. భాగస్వామ్యంపై మాట్లాడుతూ, నరేంద్ర కామత్, సీఓఓ, టాటా కాపిటల్ మాట్లాడుతూ "జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియాతో మా వ్యూహాత్మకమైన భాగస్వామం టాటా కాపిటల్ వారి సహకారంతో అభివృద్ధి చెందే కలను ప్రతిధ్వనిస్తోంది అన్నారు.

# యూపీఎస్సీ ప్రిలిమ్స్‌లో ఏఐ యాప్ స్కోర్ 170

## కేవలం 7 నిమిషాల్లో ప్రశ్నలకు సమాధానాలు

ముందడుగు జాతీయం

ముందడుగు జాతీయం
నేడు ప్రపంచంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత టెక్నాలజీ అన్ని రంగాల్ని ప్రభావితం చేస్తూ అతి వేగంగా దూసుకుపోతుంది. ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షలోని ప్రశ్నల్ని.. కేవలం 7 నిమిషాల్లో ఏఐ యాప్ పరిష్కరించింది. ఐఐటీ పరిశోధకులు ఏఐ టెక్నాలజీతో అభివృద్ధి చేసిన 'పధ్ ఏఐ' యాప్.. ప్రిలిమ్స్ పరీక్షల్లో 200కు గాను 170 మార్కుల స్కోర్‌ను అందుకుంది. ఆదివారం యూపీఎస్సీ పరీక్ష ముగిసిన తర్వాత, ఢిల్లీలోని లలిత్ హోటల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి పలువురు విద్యావేత్తలు, యూపీఎస్సీ వర్గాలు, జర్నలిస్టులు హాజరయ్యారు. అందరి సమక్షంలో ప్రిలిమ్స్ పరీక్షలోని ప్రశ్నల్ని ఎదుర్కొన్న 'పధ్ ఏఐ' అలవోకగా సమాధానాలు ఇచ్చింది. 170 స్కోర్ చేసింది. గత 10




ఏండ్లలో ప్రిలిమ్స్ పరీక్షల్లో ఇది అత్యధిక స్కోర్‌గా పధ్ ఏఐ సీఈవో కార్తికేయ మంగళం తెలిపారు.

# భారతదేశంలో 130o పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ విస్తరణ

ముందడుగు హైదరాబాద్

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, మరియు పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130o నగరాలకు విస్తరించినట్లు ప్రకటించిన అమెజాన్ ఇండియా. అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారు మరియు '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. శ్రీకాంత్ శ్రీ రామ్, డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ ఇన్ మాట్లాడుతూ "అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోంది. కస్టమర్స్ కు సేవలు అందించడానికి మా విస్తరణ మరియు దృష్టి కేంద్రీకరణలు మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి మరియు

amazon fresh

తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తాము. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, మరియు బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుంది."

4 SPECIALNEWS ప్రత్యేక వార్తలు

ముందడుగు

బుధవారం,
19-6-2024,
హైదరాబాద్

# కిలో చికెన్ రూ.700.. టమాట రూ.200

- ధరల అదుపుకు 144 సెక్షన్ విధింపు
- ఈద్ అల్-అదా పండుగ సందర్భంగా భారీగా ధరలు





**ముందడుగు పాకిస్థాన్**

పాకిస్థాన్‌లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తాజాగా ఈద్ అల్-అదా పండుగ నేపథ్యంలో అక్కడ నిత్యవసర వస్తువుల ధరలు మరింత పెరిగాయి. పండ్లు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటడంతో ఇదే అదనుగా ధరలను వ్యాపారులు అమాంతం పెంచేశారు. ఇక లాహోర్‌లోని పండ్లు, కూరగాయల విక్రేతలు టమోటా ధరలను పెంచుకుంటూ పోతున్నారు. దీంతో ధరలు అదుపు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. తాజాగా టమోటాల రవాణాపై నిషేధం విధిస్తూ 144 సెక్షన్‌ను ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. పెషావర్ డిప్యూటీ కమిషనర్ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. పాక్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మార్కెట్ ధరలు మాత్రం నియంత్రణలోకి రావడం లేదు. అక్కడి ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వ్యాపారులు భేఖాతరు చేస్తున్నారు. ప్రభుత్వ ధరలను రెట్టింపు చేసి కూరగాయలను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా పచ్చిమిర్చి, నిమ్మ కాయల ధరలు రెట్టింపయ్యాయి. అల్లం, వెల్లుల్లిని 40 నుంచి 50 శాతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నిమ్మ కిలో రూ.480 చొప్పున అమ్ముతున్నారు. చికెన్ ధర కిలో అధికారికంగా రూ.494 ఉంటే.. వ్యాపారులు మాత్రం ఇష్టారీతిలో రూ.56లు పెంచేసి కిలో రూ520 నుంచి రూ.700లకు విక్రయిస్తున్నారు. బంగాళాదుంపల ధర కిలో 75 నుంచి 80 రూపాయలు పలుకుతోంది. మరోవైపు పాక్ ప్రభుత్వం ఎ- గ్రేడ్ ఉల్లి ధరలను కిలో రూ.100 నుంచి 105గా నిర్ణయిస్తే.. మార్కెట్లో కిలో రూ.150గా ఉంది. గత సంవత్సరం కూడా ఈద్-ఉల్-అజా సమయంలో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ

- కేరళలోని వయనాడ్ స్థానం నుంచి పోటీ
- ప్రియాంక రాకపై స్థానిక మహిళా ఓటర్లు హర్షం



**ముందడుగు జాతీయం**

కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో త్వరలో జరిగే ఉప ఎన్నిక ద్వారా ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అరంగేట్రం చేసేందుకు హస్తం పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో ప్రియాంక పోటీపై స్పందించిన కాంగ్రెస్ నేతలు, స్థానిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందిస్తూ.. "ఇక సందేహాలు అంటూ ఏమీ లేవు. వయనాడ్‌ను గెలుచుకునేది ప్రియాంకే" అని ఆమె ఫోటోను షేర్ చేశారు. కేరళ ప్రజల తరఫున గళమెత్తేందుకు ప్రియాంక పార్లమెంట్‌కు వెళ్లనున్నారని.. ఇకపై ఇద్దరు గాంధీలు పోరాటానికి సిద్ధమయ్యారని పార్టీ నేత సచిన్ పైలట్ పేర్కొన్నారు. ప్రియాంక రాకపై స్థానిక మహిళా ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ ఇక్కడ లేరనే భావనను ఆమె భర్తీ చేయగలరని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసిన మహిళా అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. ఒకవేళ వయనాడ్‌లో జరిగే ఉప ఎన్నికలో ప్రియాంక గెలిస్తే.. 18వ సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో గెలుపు పతాకం ఎగురవేసిన తొలి మహిళా ఎంపీగా నిలువనున్నారు. వయనాడ్‌లో రాహుల్ కంటే ప్రియాంకగాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని స్థానిక పార్టీ నేతలు మీడియా ఎదుట విశ్వాసం వ్యక్తంచేశారు. కాగా.. 2019 నుంచి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రియాంక ఏ స్థానంలోనూ ఇప్పటివరకు పోటీ చేయలేదు. కాంగ్రెస్‌పై అభిమానం చూపుతున్న వయనాడ్‌లో ఆమె తొలిసారి పోటీ చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తారని హస్తం పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది.



# కారును రివర్స్ తీయబోయి లోయలో పడింది

**ముందడుగు మహారాష్ట్ర**

ఓ అమ్మాయి కారు డ్రైవింగ్ నేర్చుకునేందుకు వెళ్లి.. ప్రాణాలను కోల్పోయింది. మహారాష్ట్ర దారుణ ఘటన చోటుచేసుకున్నది. ఔరంగాబాద్ వద్ద ఉన్న సులీబంజన్ హిల్స్‌పై కారును రివర్స్ తీయడం నేర్చుకుంటున్న ఆమె.. నేరుగా వెళ్లి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 23 ఏళ్ల శ్వేతా దీపక్ సుర్వేజ్ మృతిచెందింది. అయితే తన ఫ్రెండ్ 25 ఏళ్ల సూరజ్ సంజూ మూలేతో కలిసి ఆమె ఆ హిల్స్‌కు వెళ్లింది. అక్కడ కారు డ్రైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో ఆమె ఫ్రెండ్ వీడియో తీశాడు. నెమ్మదిగా రివర్స్ తీయాలంటూ ఆ అబ్బాయి చెబుతున్న సమయంలో శ్వేత కారును రివర్స్ చేసింది. లోయకు 50 మీటర్ల దూరంలోనే ఆమె కారును రివర్స్ తీసింది. కానీ వెనక్కి వెళ్తున్న కొద్దీ ఆమె కారు వేగాన్ని పెంచింది. స్లో చేయాలని ఫ్రెండ్ చెబుతున్నా ఆమె కారు వేగాన్ని నియంత్రించలేకపోయింది. క్లచ్ క్లచ్ అంటూ ఆమె ఫ్రెండ్ అరిచాడు. కారును ఆపేందుకు ఫ్రెండ్ పరుగెత్తినా.. వేగంగా రివర్స్ తీయడంతో ఆ కారు వెళ్లి లోయలో పడింది. ఈ ఘటన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జరిగింది. సుమారు 300 ఫీట్ల లోతులోకి కారు పడిపోయింది. కారు తుక్కుతుక్కు అయిన విజువల్స్ రిలీజ్ చేశారు. సులీబంజన్ కొండల్లో ఉన్న దత్తాత్రేయ ఆలయాన్ని వాళ్లు విజిట్ చేశారు. కానీ వాళ్ల ప్రయాణం విషాదంతం అయ్యింది.

ముందడుగు
బుధవారం,
19-6-2024,
హైదరాబాద్

## ఎన్నో జ్ఞాపకాలు పోగేసుకున్నా

'ఫగ్లీ' (2014' చిత్రంతో కథానాయికగా పరిచయమయ్యారు కియారా అడ్వాణీ వరుసగా హిందీ చిత్రాలతో బిజీగా ఉన్న ఆమెను 'భరత అనే నేను' చిత్రం కోసం తెలుగు చిత్ర పరిశ్రమ పలకరించింది. అప్పటి నుంచి అటు తెలుగు, హిందీ చిత్రాలతో బిజీగా గడుపుతోంది. కియారా కథానాయికగా పరిచయమై పదేళ్లు పూర్తయింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసింది. పదేళ్లల్లో తన అనుభవాలు పంచుకుంది. "కుటుంబంతో కలిసి చూసే సినిమాల్లో నటించడమే నా లక్ష్యం. నటిగా ఎదగాలనే లక్ష్యంతో నాకు 21 ఏళ్లు ఉన్నప్పుడు సినీ కెరీర్‌ను ప్రారంభించాను. అప్పుడు నేనేం చేస్తున్నానో.. ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు. ఎలాంటి సినిమాలని ఎంచుకోవాలో అవగాహన లేదు. గైడ్ చేసేవాళ్లు లేరు.

కానీ నా పదేళ్ల ప్రయాణంలో జీవితంలో ఎలా పైకి ఎదగాలో నేర్చుకున్నాను. పాత్రలు, కథల ఎంపికలో మార్పులు చేస్తూ.. కుటుంబంతో కలిసి చూసేలా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను.



## ఇంకా 50 రోజుల షూటింగ్..

పుష్ప 2 సినిమా కోసం ఎంతగానో ఎదరుచూస్తున్నారు. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ కి పాన్ ఇండియా స్టార్ డమ్ రావడంతో పుష్ప 2 పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా నుంచి ఇప్పటికే గ్లింప్స్ రెండు పాటలు రిలీజ్ చేసి మరింత హైప్ పెంచారు. పుష్ప 2 సినిమాని ఆగస్టు 15న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ గత కొన్ని రోజులుగా ఈ సినిమా వాయిదా పడుతుందని వార్తలు వస్తున్నాయి. పుష్ప 2 సినిమా షూటింగ్ శరవేగంగా చేస్తున్నారు. అయినా ఇంకా 50 రోజుల షూటింగ్ మిగిలి ఉందని టాలీవుడ్ సమాచారం. దీంతో చెప్పిన టైంకి సినిమా తీసుకురావడానికి మూవీ యూనిట్ తెగ కష్టపడుతుంది. ఇప్పటికే సుకుమార్ అతని టీమ్ మూడు యూనిట్లుగా సినిమా షూట్ చేస్తున్నారంట. రెండు యూనిట్లు రామోజీ ఫిలిం సిటీలో, ఒక యూనిట్ మారేడుమిల్లిలో షూటింగ్ చేస్తున్నారని సమాచారం. దీంతో 50 రోజుల షూటింగ్ ఎప్పటికి అవ్వద్ది? దానికి సంబంధించిన CG, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఎప్పటికి పూర్తవుతాయి అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. రిలీజ్ డేట్ కి ఇంకా రెండు నెలల సమయమే ఉంది, ఈ లోపు పుష్ప 2 పూర్తవుద్దా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు రామ్ డబల్ ఇస్మార్ట్ సినిమా సడెన్ గా ఇదే డేట్ కి రిలీజ్ చేస్తామని ప్రకటించడంతో పుష్ప 2 సినిమా వాయిదా పడుతుంది కాబట్టే ఆ సినిమా వచ్చిందని ఇండస్ట్రీ జనాలు ఫిక్స్ అయిపోయారు. మరి పుష్ప 2 సినిమా ఎప్పుడు షూటింగ్ అవుతుందో, ఎప్పుడొస్తుందో చూడాలి.






## కల్కి అన్నింటికీ ముగింపు

స్టార్ హీరో ప్రభాస్ అభిమానులతో పాటు 'కల్కి' మూవీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కు మేకర్స్ సాలిడ్ ట్రీట్ ఇచ్చారు. 'కల్కి' ప్రపంచానికి సంబంధించిన జర్నీని ఓ వీడియో రూపంలో దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ సినిమా కథకు సంబంధించిన పలు విషయాలను ఆయన షేర్ చేసుకున్నారు. ఈ కథ అన్నింటికీ ముగింపు అంటూ చెప్పుకొచ్చారు ఈ విజనరీ డైరెక్టర్. కేవలం ఇండియాలోనే కాకుండా ప్రపంచంలోని ఏ వ్యక్తైనాఈ కథను రిలేట్ చేసుకోవచ్చని తెలిపారు. "మన పౌరాణిక చిత్రాలైన పాతాళ భైరవి, భైరవద్వీపం, ఆదిత్య 369 లాంటివి సరికొత్త కథలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే, హాలీవుడ్ లో వచ్చిన స్టార్ వార్స్ వంటి చిత్రాలు చూసినప్పుడు ఇలాంటివి మన దగ్గర జరగవా..? అనే సందేహం ఏర్పడింది. మన పురాణాల్లో రాసిన గ్రేటెస్ట్ బ్యాటిల్ 'మహాభారతం'లో శ్రీకృష్ణుడి అవతారం తరువాత కలియుగంలో ఈ కథ ఎలా వెళ్తుంది అనేది కొత్తగా చూపించే ప్రయత్నం చేయొచ్చు.." అని ఆయన తెలిపారు.

## ఆకట్టుకుంటున్న ఖలాసే సాంగ్

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో, నభా నటేష్ ఫీమేల్ లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ కామెడీ ఎంటర్టైనర్ డార్లింగ్. ఈ చిత్రంను అనౌన్స్ చేసినప్పటి నుండి ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ చిత్రాన్ని నిర్మించిన నిరంజన్‌రెడ్డి ఈ డార్లింగ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అశ్విన్ రామ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం నుండి ఖలాసే సాంగ్ ను మేకర్స్ నేడు రిలీజ్ చేయడం జరిగింది. రిలీజైన సాంగ్ ఆడియెన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటుంది. అనన్య నాగళ్ల కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా, హేమంత్ డైలాగ్ రైటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం కి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

